ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • మంగళవారం 1 జూలై 2025

## ఇంజనీరింగ్‌కు పాత ఫీజులే!

హైదరాబాద్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఇతర వృత్తివిద్య కోర్సులకు ఈ విద్యా సంవత్సరంలో కూడా పాత ఫీజులే కొనసాగనున్నాయి. నిబంధనల ప్రకారం 2025-28 విద్యా సంవత్సరం ఫీజులను సవరించాల్సి ఉండగా.. దీన్ని మరో ఏడాది వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఇతర వృత్తి విద్య యూజీ, పీజీ కోర్సుల ఫీజులను యథాతథంగా కొనసాగించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఫీజుల సవరణపై ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు ఇచ్చిన ప్రతిపాదనలు సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా లేవని తెలిపారు. ఆయా కళాశాలల ప్రతిపాదనలను పరిశీలించేందుకు అధికారులతో ప్రత్యేక కమిటీ వేస్తామన్నారు. ఈ కమిటీ ఫీజుల పెంపు ప్రాతిపదికను పరిశీలిస్తుందని, మరింత మెరుగైన సవరణలు సూచిస్తుందని పేర్కొన్నారు. అలాగే సుప్రీంకోర్టు ఆదేశాలను ఇతర రాష్ట్రాలు ఎలా అమలు చేస్తున్నాయనే అంశాలను కమిటీ పరిశీలిస్తుందని వెల్లడించారు. 2022-25లో పేర్కొన్న ఫీజులనే ఈ ఏడాదీ కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

### నిరుడు గరిష్ఠ ఫీజు రూ.1.60 లక్షలు!

దాదాపు అన్ని ఇంజనీరింగ్ కళాశాలలూ ఫీజులను పెంచాలంటూ ప్రతిపాదనలు పంపాయి. హైదరాబాద్, శివార్లలోని అనేక కాలేజీలు ఫీజులను 100 శాతం పెంచాయి. గత ఏడాది ఇంజనీరింగ్‌లో గరిష్ఠ ఫీజు రూ.1.60 లక్షలుగా ఉంది. ఈసారి వచ్చిన ప్రతిపాదనల్లో కొన్ని ప్రముఖ కళాశాలలు వార్షిక ఫీజును రూ.2.50 లక్షలకు పెంచాలని ప్రతిపాదించాయి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఈ విద్యా సంవత్సరంలో కూడా పాత ఫీజులే ఉండనున్నాయి. వచ్చే విద్యాసంవత్సరంలో అన్ని ఇంజనీరింగ్ కాలేజీలను తనిఖీ చేసి, అక్కడి వసతులు, బోధనా సిబ్బందికి నిబంధనల ప్రకారం జీతాలు చెల్లిస్తున్నారా? లేదా? వంటి అన్ని విషయాలను పరిశీలించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

## అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రవేశాలు

**డిగ్రీ, పీజీ కోర్సుల్లో దరఖాస్తులకు ఆహ్వానం**

హైదరాబాద్‌లోని అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ.. 2025-26 విద్యాసంవత్సరంలో యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి కల విద్యార్థులు చివరి తేది ఆగస్టు 13లోపు అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని విద్యార్థి సేవ విభాగాధిపతి పేర్కొన్నారు. ఆయా కోర్సులకు సంబంధించిన అర్హతలు, ఫీజులు, మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ www.braouonline.in, www.braou.ac.inలో పొందవచ్చని అధికారులు వెల్లడించారు. లేదా విశ్వవిద్యాలయం హెల్ప్‌డెస్క్ నంబర్లు 7382929570/580, 040-23680290/291/ 294/295, టోల్‌ఫ్రీ నెం. 18005990101లో సంప్రదించవచ్చని సూచించారు.

రౌండప్ సాక్షి


# అన్ని కోర్సులకూ పాత ఫీజులే

## ఉత్తర్వులు విడుదల చేసిన సర్కారు.. ఈ ఏడాది ఫీజుల సవరణ లేనట్లే




సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రొఫెషనల్ కాలేజీల్లోని అన్ని కోర్సుల ట్యూషన్ ఫీజులపై సర్కారు స్పష్టత ఇచ్చింది. 2025-26 విద్యా సంవత్సరంలో పాత ఫీజులే ఉంటాయని వెల్లడించింది. బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు 2022-25 బ్లాక్ పీరియడ్ ఫీజులే ఈ ఏడాది అమలవుతాయని ఉత్తర్వులు జారీ చేసింది. 2025-28 (మూడేళ్లు) బ్లాక్ పీరియడ్‌లో ఫీజుల సవరణకు తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) కాలేజీల వారీగా ప్రతిపాదనలు స్వీకరించి, ప్రత్యక్ష విచారణలు జరిపింది. అనంతరం ఫీజులను కూడా ఖరారు చేసింది. అయితే ఫీజులను అధికారికంగా ధ్రువీకరిస్తూ జీవో జారీ చేయాల్సిన తరుణంలో ప్రభుత్వం ఫీజుల సవరణకు బ్రేకులు వేసింది. కొన్ని కాలేజీల్లో ఫీజులు అసాధారణంగా పెరగడంపై సర్కారు అభ్యంతరాలు వ్యక్తం చేసింది. వ్యత్యాసం భారీగా ఉండటం, సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు, నిబంధనలు, ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నట్టు గుర్తించింది. దీంతో ఫీజుల సవరణను నిలిపివేసింది. ఇక ఫీజులపై త్వరలోనే ఓ కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపింది. ఈ కమిటీ ఫీజుల ఖరారును పరిశీలిస్తుందని, సవరణను సూచిస్తుందని, ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఫీజులను ఈ కమిటీ పరిశీలిస్తుందని సర్కారు వెల్లడించింది. వీటితోపాటు హైకోర్టు, సుప్రీంకోర్టుల ఆదేశాల మేరకు ఫీజుల సవరణపై ఓ నిర్ణయం తీసుకోనున్నట్టు సర్కారు తెలిపింది.

# అంబేడ్కర్ వర్సిటీలో ప్రవేశాలు ప్రారంభం




బంజారాహిల్స్ (హైదరాబాద్): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ (బీఏ, బీకాం, బీఎస్సీ) కోర్సులు, పీజీ (ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ) కోర్సులు, బి.లైఫ్‌సైన్స్, ఎం.లైఫ్‌సైన్స్, పీజీ డిప్లొమా, పలు సర్టిఫికెట్ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశానికి అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదలైనట్లు విశ్వవిద్యాలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయం మొదటి సారి సెమిస్టర్ విధానంలో ఆర్ట్స్ సబ్జెక్టుల్లో ఆర్థిక శాస్త్రం, చరిత్ర, ప్రజా పరిపాలన, రాజకీయ శాస్త్రం, సామాజిక శాస్త్రం, ఇంగ్లిష్ మీడియంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌ను ప్రవేశపెట్టిందని విద్యార్థి సేవా విభాగాధిపతి వెల్లడించారు. అభ్యర్థులు రాష్ట్రంలో ఉన్న అధ్యయన కేంద్రాల్లో మాత్రమే ఎంచుకోవాలన్నారు. ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు, ఫీజు, కోర్సులు తదితర వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందవచ్చని అధికారులు పేర్కొన్నారు. సందేహాలుంటే సమీపంలోని అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని, హెల్ప్‌డెస్క్ నెంబర్ 7382929570లో గానీ, 040-23680290/291/294/295 టోల్‌ఫ్రీ నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

ప్రభాత
వెలుగు
మంగళవారం | హైదరాబాద్
01.07.2025
www.v6velugu.com

# ఈ ఏడాది ఇంజినీరింగ్ ఫీజుల పెంపులేదు

## అన్ని ప్రొఫెషనల్ కోర్సులకూ పాత ఫీజులే

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- సర్కారు నిర్ణయంపై స్టూడెంట్లు, పేరెంట్ల హర్షం



**హైదరాబాద్, వెలుగు:** ప్రొఫెషనల్ కోర్సుల ఫీజుల విషయంలో రాష్ట్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2025-26 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్ సహా అన్ని ప్రొఫెషనల్ కోర్సులకు గతంలో ఉన్న ఫీజులనే కొనసాగించాలని నిర్ణయించింది. దీంతో ఇంజినీరింగ్‌తో సహా ఇతర వృత్తివిద్యా కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు భారీ ఊరట లభించినట్లయింది. ఈ మేరకు విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2022- 25 విద్యా సంవత్సరం బ్లాక్ పీరియడ్‌కు ఖరారు చేసిన ఫీజులనే.. ఈ సంవత్సరం కూడా కొనసాగిస్తామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్రంలోని బీటెక్/బీఈ, ఎంటెక్/ఎంఈ, బీఆర్క్, ఎంఆర్క్, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఫార్మ్ డీ, ఫార్మ్ డీ (పీబీ), ఎంబీఏ, ఎంసీఏ, ఎంబీఏ ఇంటిగ్రేటెడ్, బీ ఒకేషనల్ వంటి అన్ని ప్రొఫెషనల్ కోర్సులకూ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

మూడేండ్ల కింద వివిధ ప్రొఫెషనల్ కోర్సులకు 2022 - 25 బ్లాక్ పీరియడ్ ఫీజులను నిర్ణయించగా, 2024-25తో ఈ గడువు ముగిసింది. దీంతో 2025-28 విద్యా సంవత్సరాల కోసం తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ ఆర్సీ) ఫీజులను ప్రతిపాదిస్తూ ప్రభుత్వానికి పంపించింది. అయితే, ఫీజులను అసమగ్రంగా నిర్ణయించారని, సమగ్ర అధ్యయనం తర్వాతే ఫీజులను ప్రతిపాదించాలని టీఏఎఫ్ఆర్సీని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో ఏఐసీటీఈ నిబంధనల అమలు, కాలేజీల్లో వసతుల ఆధారంగానే ఫీజులను నిర్ణయించాలని సూచించారు. కాగా.. రాష్ట్ర సర్కారు తీసుకున్న నిర్ణయంపై విద్యార్థులు, పేరెంట్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈనాడు మంగళవారం జులై 1, 2025

# ఈ ఏడాదీ ఇంజినీరింగ్‌కు పాత ఫీజులే!

- ఇతర వృత్తి విద్యా కోర్సులకూ ఇదే వర్తింపు
- ప్రభుత్వ ఉత్తర్వులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం(2025-26) ఇంజినీరింగ్ విద్యకు పాత ఫీజులనే ఖరారు చేసింది. మూడేళ్లకోసారి సాధారణంగా ఇంజినీరింగ్ కోర్సుల ఫీజులను పెంచుతుంటారు. ఈ ఏడాది ఫీజుల పెంపుపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. హేతుబద్ధంగా ఫీజుల పెంపును సిఫార్సు చేయడం కోసం ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ తుది నివేదిక ఇచ్చేంతవరకు ప్రస్తుతం అమల్లో ఉన్న ఫీజులనే ఈ ఏడాదికీ కొనసాగించాలని ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. బీఈ/బీటెక్, ఎంఈ/ఎంటెక్, బీ ఆర్క్, ఎంఆర్క్‌లతో పాటు బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఫార్మా డి, ఫార్మా డి(పీబీ), ఎంబీఏ, ఎంసీఏ, ఎంబీఏ ఇంటిగ్రేటెడ్, బి వొకేషనల్ తదితర కోర్సులకూ పాత ఫీజులే కొనసాగుతాయని ఉత్తర్వుల్లో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా పేర్కొన్నారు.

# ఇంజినీరింగ్ పేమెంట్ సీట్ల భర్తీ వివరాలు ఎందుకివ్వరు?

- ఉన్నత విద్యా మండలికి సమాచార కమిషన్ నోటీసులు
- కళాశాలల నుంచి వివరాలు ఎందుకు తీసుకోలేదంటూ నిలదీత

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ కోర్సుల్లో యాజమాన్య కోటా(బి కేటగిరీ) కింద పేమెంట్ విధానంలో భర్తీ చేసిన సీట్ల వివరాలు ఇచ్చేందుకు పది ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు నిరాకరించాయని, వాటి నుంచి సమాచారం ఎందుకు తీసుకోలేకపోయారని రాష్ట్ర ఉన్నత విద్యా మండలిని సమాచార కమిషన్ నిలదీసింది. వివరణ ఇవ్వాలంటూ నోటీసులు జారీచేసింది. సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత సదరు కళాశాలల ప్రిన్సిపాళ్లపైనా ఉందని గుర్తుచేసింది. రాష్ట్రంలోని పది ఇంజినీరింగ్ కళాశాలల్లో గతేడాది(2024-25) బీటెక్‌లో బి-కేటగిరీలో భర్తీ అయిన పేమెంట్ సీట్లు, దరఖాస్తు చేసిన విద్యార్థుల ర్యాంకులు, వారు చెల్లించిన రుసుములు..వాటి తాలూకూ బ్యాంకు ఖాతాల వివరాలు, ఎంపికైన వారి మెరిట్ జాబితా తదితర వివరాలు ఇవ్వాలంటూ సమాచార హక్కు(స.హ) చట్టం కింద కిరణ్‌కుమార్‌పాటు మరికొందరు.. ఉన్నత విద్యామండలి ప్రజా సమాచార అధికారి(పీఐవో)కి గత ఏడాది డిసెంబరులో దరఖాస్తు చేశారు. ఆయా వివరాలు తమ వద్ద లేవని పేర్కొంటూ సదరు దరఖాస్తును మండలి ఆయా కళాశాలలకే పంపింది. దరఖాస్తుదారులు అడిగిన సమాచారం ఇవ్వాలని ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలకు సూచించింది. అయినప్పటికీ ఏ ఒక్క యాజమాన్యమూ స్పందించలేదు. అనంతరం మండలి సూచన మేరకు దరఖాస్తుదారులు ఆయా వివరాలు ఇవ్వాలంటూ విడివిడిగా కళాశాలలకే దరఖాస్తు అందించినా స్పందన లేదు. ఈ నేపథ్యంలో వారు మళ్లీ రాష్ట్ర సమాచార కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కమిషన్ ఉన్నత విద్యా మండలి తీరుపై ఆగ్రహం వ్యక్తంచేసింది. 'నిబంధనల ప్రకారం సీట్ల భర్తీ ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రతి ఇంజినీరింగ్ కళాశాల ఆయా వివరాలన్నీ మండలికి అందజేయాలి. అలా జరిగి ఉంటే అడిగిన వెంటనే సంబంధిత సమాచారాన్ని దరఖాస్తుదారులకు అందించి ఉండాలి. అలా ఎందుకు జరగలేదు. సమాచారం ఇవ్వాలంటూ స.హ చట్టం దరఖాస్తును నేరుగా కళాశాలల యాజమాన్యాలకు ఎలా పంపుతారు. బి-కేటగిరీ సీట్ల భర్తీకి అనుసరించిన విధానం ఏమిటి?' తదితర వివరాలు ఇవ్వాలంటూ మండలికి నోటీసులు జారీచేసినట్లు రాష్ట్ర సమాచార కమిషనర్ అయోధ్యరెడ్డి 'ఈనాడు'కు చెప్పారు.

**కళాశాల ప్రిన్సిపల్‌ను పీఐవోగా గుర్తించాం**

వర్సిటీకి అనుబంధంగా ఉన్న ప్రతి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌ను ప్రజా సమాచార అధికారి(పీఐఓ)గా గుర్తిస్తూ ఉమ్మడి రాష్ట్రంలోనే 2010లో అనంతపురం జేఎన్‌టీయూ ఆదేశాలు జారీచేసిందని ఈ సందర్భంగా అయోధ్యరెడ్డి స్పష్టంచేశారు. సమాచారం ఇవ్వనిపక్షంలో స.హ చట్టం కింద విధించే జరిమానాను ప్రిన్సిపల్ నుంచే వసూలు చేస్తామని అదే ఉత్తర్వుల్లో జేఎన్‌టీయూ పేర్కొందని గుర్తుచేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం తెలంగాణలోని విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు స.హ చట్టం దరఖాస్తులకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

**సమాచారం ఇవ్వని కళాశాలలివే..**

వీఎస్‌ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ(బాచుపల్లి), నారాయణమ్మ ఇంజినీరింగ్ కాలేజీ(షేక్‌పేట), ఎంవీఎస్ఆర్(నాదర్‌గుల్), సీవీఆర్(మంగళంపల్లి), సీఎంఆర్(మేడ్చల్), ఐఏఆర్ఈ(దుండిగల్), సెయింట్ మార్టిన్(కొంపల్లి), వీబీఐటీ(ఘట్‌కేసర్), ఎంఎల్ఆర్ఐటీ(దుండిగల్), శ్రీదేవి ఇంజినీరింగ్ కాలేజీ(వట్టినాగులపల్లి)

ఆంధ్రప్రభ
హైదరాబాద్
మంగళవారం 1-7-2025

# ఈ ఏడాది పాత ఫీజులే

## ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్

● ఫీజుల పెంపు లేదు.. ఉత్తర్వులు జారీ ● బీటెక్, ఎంటెక్, బీఈ, ఎంఈ, బి-ఒకేషనల్ కోర్సులకు వర్తింపు

హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో : ఇంజనీరింగ్ ఫీజుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బీటెక్ కోర్సులకు ప్రస్తుత ఏడాది (2025-26) పాత ఫీజులనే కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. బీటెక్, బీఈ, ఎంఈ, ఎంటెక్ సహా బి-ఒకేషనల్ కోర్సులకు కూడా తాజా నిర్ణయం వర్తించనుంది. ఈ నిర్ణయంతో పేద, మధ్య తరగతి కుటుంబాలపై ఆర్థిక భారం

➪ 6వ పేజీలో...

# ఈ ఏడాది పాత ఫీజులే

(మొదటిపేజీ తరువాయి)

తప్పనుంది. ఇంజనీరింగ్ కోర్సు విద్యార్థులకు ఆర్థిక సాయం కింద ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్‌ను కూడా అందిస్తోంది. అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల అంశంపై హేతుబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని భావించిన ప్రభుత్వం కళాశాలల్లో బోధన సిబ్బంది, ల్యాబ్‌లు, భవనాలు, బోధన ప్రమాణాలు, ఇతర వసతుల వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకుంది. ఫీజులు పెంచుకునేందుకు తెలంగాణ అడ్మిషన్ ఫీజు రెగ్యులేటరీ కమిటీకి తప్పుడు పత్రాలు అందజేసిన ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాలపై కేసులు పెట్టాలని సీఎం రేవంత్ గతవారం విద్యాశాఖపై నిర్వహించిన సమీక్షలో అధికారులను ఆదేశించారు. కొన్ని కళాశాలలు అధ్యాపకులకు ఎక్కువ మొత్తంలో వేతనాలు ఇచ్చినట్లు, నిర్వహణ పనులకు అధికంగా ఖర్చు చేసినట్లు టీఏఎఫ్ఆర్‌సీకి తప్పుడు లెక్కలు సమర్పించాయన్న ఆరోపణలు పెద్ద ఎత్తున ఉన్నాయి. గత ముఖ్యమంత్రి కేసీఆర్ టాస్క్‌ఫోర్స్ అంటూ ఇంజినీరింగ్ కాలేజీలను తనిఖీ చేయించినా, కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయారని సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. కొంతమంది విద్యను వ్యాపారంగా మార్చేశారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తీరులా కాకుండా కాలేజీల దందాను నియంత్రించాలని అధికారులను ఆదేశించారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, మంగళవారం 1 జూలై 2025

# అన్ని కోర్సులకు ఈ ఏడాది పాత ఫీజులే

- ఉత్తర్వులు జారీచేసిన సర్కారు

హైదరాబాద్, జూన్ 30 (నమస్తే తెలంగాణ) : ప్రొఫెషనల్ కాలేజీల్లో ట్యూషన్ ఫీజులపై సర్కారు స్పష్టత ఇచ్చింది. 2025-26 విద్యాసంవత్సరంలో అన్ని కోర్సులకు పాత ఫీజులే ఉంటాయని వెల్లడించింది. బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు 2022-25 బ్లాక్ పీరియడ్ ఫీజులే ఈ ఏడాది అమలవుతాయని ఉత్తర్వులు జారీచేసింది. 2025-28 (మూడేండ్లు) బ్లాక్ పీరియడ్‌లో ఫీజుల సవరణకు తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్సీ) ప్రతిపాదనలు స్వీకరించింది. కాలేజీలవారీగా ప్రత్యక్ష విచారణలు జరిపింది. ఫీజులను కూడా ఖరారుచేసింది. అయితే ఫీజులను అధికారికంగా ధృవీకరిస్తూ జీవో జారీచేయాల్సిన తరుణంలో ప్రభుత్వం ఫీజుల సవరణకు బ్రేకులు వేసింది. పాత ఫీజులు, కొత్త ఫీజులకు వ్యత్యాసం భారీగా ఉండటంతో సవరణను నిలిపివేసింది. ఇటీవలీ కాలంలో వెల్లడైన సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు, నిబంధనలు, ప్రమాణాలకు విరుద్ధంగా ఈ సవరణ ఉన్నట్టు గుర్తించింది. దీంతో ఫీజుల సవరణను నిలిపివేసింది. ఇక ఫీజులపై త్వరలోనే ఓ కమిటీని ఏర్పాటు చేస్తామని సర్కారు తెలిపింది.

# దోస్త్-2025 సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు పెంపు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:**రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరం లో ప్రవేశాల నిర్వహించిన డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) సెల్ఫ్ రిపోర్టింగ్ గడువును పొడిగించారు. అలాగే కాలేజీల్లో చేరడానికి సైతం గడువును ఈ నెల 5 వరకు పెంచారు. దోస్త్ ద్వారా ఇప్పటి వరకు మూడు విడతల్లో సీట్లు పొందిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి గడువు సోమవారంతో ముగియగా దానిని కాస్త ఈ నెల 3 వరకు పొడిగించారు. సెల్ఫ్ రిపోర్టింగ్ ఇచ్చిన వారు కాలేజీల్లో చేరడానికి నేటి(మంగళవారం) వరకు ఉన్న గడువును కాస్త ఈ నెల 5 వరకు పొడిగిస్తున్నట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు మూడు విడతలుగా డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించిన డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 అడ్మిషన్ల ప్రక్రియ నేటితో ముగియనుండగా గడువును పొడిగించారు. మొదటి విడతలో 65వేల మందికి సీట్ల కేటాయింపు చేపట్టగా వారిలో సుమారు 43 వేల మంది కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ ఇచ్చారు. ఇక రెండో విడతలో 43వేల సీట్ల కేటాయింపు చేయగా.. మూడో విడతలో 85,680 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 30 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని .. నేటి వరకు కాలేజీల్లో చేరాలని ఉత్తర్వులు జారీ చేశారు. దోస్త్ మూడో విడత సీట్ల కేటాయింపును శనివారం విడుదల చేశారు. దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 82,770 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మూడో విడతలో 96,015

## 3వ తేదీ వరకు అవకాశం.. కాలేజీల్లో 5 లోపు చేరాలి

మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 85,680 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 10,335 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 64,181 మందికి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 21,499 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు బాలకిష్టారెడ్డి తెలిపారు. మూడో విడత సీట్ల కేటాయింపులో కామర్స్ విద్యార్థులు 35,402 మందికి కేటాయించారు. లైఫ్ సైన్సెస్ 16,099 మందికి, ఫిజికల్ సైన్స్‌లో 20,890 మంది ఉన్నారు. మూడో విడతలో సీటు పొందిన వారు రూ. 500 ..రూ. 1000 ఫీజు చెల్లించి ఈ నెల 30 లోగా సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు మూడు విడతల్లోనూ సీట్లు పొంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేయని వారు ఈ నెల 3లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని.. ఈ నెల 5 వరకు కాలేజీల్లో చేరడానికి అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

వార్త, మంగళవారం 1, జులై 2025

# ఈ యేడాది పాత ఫీజులే

## ఇంజినీరింగ్‌తోపాటు ఇతర వృత్తి విద్య కోర్సులకు వర్తింపు

## అధికారుల కమిటీ ప్రతిపాదనల మేరకు ఫీజులు నిర్ణయం




**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** తెలగాణ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్‌తో పాటు ఇతర వృత్తి విద్య కోర్సులకు 2022-25 బాక్ పిరియడ్ ఫీజులను కొనసాగించనున్నారు. ప్రభుత్వం నియమించే అధికారుల కమిటీ నివేదిక మేరకు తదుపరి సంవత్సరాలకు ఫీజులను నిర్ణయించనున్నారు. ఇందుకు సంబంధించి ఇంజనీరింగ్, ఇతర వృత్తి విద్య ఫీజులపై ప్రభుత్వం స్పష్టత ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విద్య శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా సోమవారం జీవో ఎంఎస్ నంబర్ 26ను జారీ చేశారు. రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీల్లో బిఇ,బిటెట్, ఎంఈ, ఎంటెక్, బిఆర్క్, ఎంఆర్క్, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఫార్మా-డి అండ్ ఫార్మడి(పిబి), ఎంబిఏ, ఎంసిఏ, ఎంబిఏ ఇంటిగ్రేటెడ్, బి ఒకేషనల్ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరంలో గత బ్లాక్ పిరియడ్ 2022-25లో నిర్ణయించిన ఫీజులనే కొనసాగించాలని నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2025-28 బ్లాక్ పిరియడ్‌కి సంబంధించి ఫీజుల ప్రతిపాదనల కోసం తెలంగాణ అడ్మిషన్, ఫీజు రెగ్యులేటరీ

>>2

## ఈ యేడాది పాత ఫీజులే

>> కమిటీ(టిఏఎఫ్ఆర్‌సి) జూన్ 18న జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఏఎఫ్ఆర్‌సి ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. 2025-28 బ్లాక్ పిరియడ్ కోసం ప్రైవేట్ అన్ ఎయిడెడ్ ప్రొఫెషనల్ కాలేజీలు చేసిన ప్రతిపాదనలు సుప్రీంకోర్టు, హైకోర్టులు సూచించిన పారామీటర్స్, నిబంధనలు, షరతులకు భిన్నంగా ఉన్నాయని తెలిపింది. ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ ప్రొఫెషనల్ కాలేజీలకు సంబంధించి ఫీజు స్థిరీకరణకు పారామితులను పరిశీలించడానికి, సవరించిన పారామితులను సూచించడానికి అలాగే ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న ప్రక్రియను సక్రమంగా అధ్యయనం చేయడానికి, సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అధికారుల కమిటీని నియమించవచ్చని ఏఎఫ్ఆర్‌సి సిఫారసు చేసింది.కమిటీ నివేదిక సమర్పించే వరకు.. 2022-25 బ్లాక్ పిరియడ్‌కు నిర్ణయించిన రుసుములే వర్తిస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలను పరిశీలించిన ప్రభుత్వం.. తెలంగాణఅడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టిఏఎఫ్ఆర్‌సి) (ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ ప్రొఫెషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో అందించే ప్రొఫెషనల్ కోర్సుల కోసం) రూల్స్, 2006లోని రూల్ 4లోని సబ్‌రూల్(5) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ ఇంజనీరింగ్‌తోపాటు ఇతర వృత్తి విద్య కోర్సులకు 2022-25లో నిర్ణయించిన ఫీజులనే 2025-26 విద్యా సంవత్సరం వరకు కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయంతో జూన్ 28 నుంచి ప్రారంభమైన ఎప్ సెట్-2025 కౌన్సెలింగ్‌కి ఎటువంటి ఆటంకం కలగకుండా కొనసాగే వీలు ఏర్పడింది. నేటి(జులై1-మంగళవారం) నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించనున్నారు. ఈ నెల 6 నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు.

మన తెలంగాణ
మంగళవారం 1, జులై 2025

# ఇంజినీరింగ్ కోర్సులకు పాత ఫీజులే

- ఈ ఏడాది కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- బిటెక్, ఎంటెక్, ఎంసిఎ, ఎంబిఎ, ఒకేషనల్ కోర్సులకు వర్తింపు
- కొన్ని కాలేజీలు తప్పుడు లెక్కలు సమర్పించినట్టు ఆరోపణలు
- త్వరలో నిపుణుల కమిటీ ఏర్పాటు
- ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఫీజులపై అధ్యయనం



మన తెలంగాణ/హైదరాబాద్ : ఇంజినీరింగ్ ఫీజుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బి.టెక్ కోర్సులకు 2025 – 26 విద్యాసంవత్సరానికి పాత ఫీజులనే కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బి.టెక్, ఎం.టెక్, బి.ఆర్క్, ఎం.ఆర్క్, బి.ఫార్మసీ, ఎం. ఫార్మసీ, ఫార్మా డి, ఎంబిఎ, ఎంసిఎ, ఎంబిఎ ఇంటిగ్రేటెడ్, బి. ఒకేషనల్ కోర్సులకు తాజా ప్ర భుత్వ నిర్ణయం వర్తించనుంది. ఈ నిర్ణయంతో పేద, మధ్య తరగతి కుటుంబాలపై ఆర్థిక భారం తప్పనుంది. ఇంజినీరింగ్ కోర్సు విద్యార్థులకు ఆర్థిక సాయం కింద ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్‌ను తరువాయి 12లో

# ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్‌గా యోగితా రాణా నియామకం

మన తెలంగాణ/హైదరాబాద్: కొత్తగూడెంలోని ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఆఫ్ తెలంగాణకు ఇంఛార్జ్ వైస్ ఛాన్స్‌లర్‌గా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# పాత ఫీజులే

(మొదటిపేజీ తరువాయి)

కూడా అందిస్తోంది. ఫీజులపై త్వరలో నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఉత్తర్వుల్లో వెల్లడించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఫీజులను ఆ కమిటీ పరిశీలిస్తుందని, వాటితో పాటు అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి సుప్రీం కోర్టు, హైకోర్టుల ఆదేశాల మేరకు ఫీజుల పెంపుపై నిర్ణయం తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. కొన్ని క ళాశాలలు అధ్యాపకులకు ఎక్కువ మొత్తంలో వే తనాలు ఇచ్చినట్లు, నిర్వహణ పనులకు అధికం గా ఖర్చు చేసినట్లు తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటి(టిఎఎఫ్ఆర్‌సి)కి తప్పుడు లె క్కలు సమర్పించాయన్న ఆరోపణలు పెద్ద ఎత్తున ఉన్నాయి. ఫీజులపై హేతుబద్ధమైన నిర్ణ యం తీసుకోవాలని భావించిన ప్రభుత్వం కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది, ల్యా బ్‌లు, భవనాలు, బోధన ప్రమాణాలు, ఇతర వసతుల వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే ఈ ఏడాది పాత ఫీజులను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో తాజాగా ఇంజినీరింగ్ కోర్సులకు ఫీజుల పెంపు లేదని ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. మరోవైపు పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు ఇసెట్ ద్వారా నేరుగా బి.టెక్, బి.ఫార్మసీ ద్వితీయ సంవత్సరంలో కోర్సులో చేరనున్నారు. దీంతో ఇంజినీరింగ్ రెండో ఏడాదిలో ప్రవేశాలు పొందుతున్న విద్యార్థులకు కూడా తాజా నిర్ణయం ప్రకారం పాతన ఫీజులే వర్తించనున్నాయి.

## కౌన్సెలింగ్ నిర్వహణ

రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఇంజనీరింగ్ ప్రవేశాల నిర్వహించే తొలి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం కాగా, మంగళవారం(జులై 1) నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభం కానుంది. ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో సోమవారం సాయంత్రం వరకు 64,190 మంది విద్యార్థులు స్లాట్ బుకింగ్ చేసుకున్నారు. ఈనెల 7వ తేదీ వరకు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు అవకాశం ఉంది. స్లాట్ బుకింగ్ ఆధారంగా ఈ నెల 8 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. ఈనెల 6 నుంచి 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. ఈ నెల 18వ తేదీన సీట్ల కేటాయింపు జరగనుంది. అంతకుముందు ఈసారి కొత్తగా జోసా తరహాలో నెల 13వ తేదీన మాక్ సీట్ కేటాయింపు చేయనున్నారు. అనంతరం ఈ.నెల 14, 15 తేదీలలో అవసరమైతే వెబ్ ఆప్షన్లు మార్చుకునేందుకు అవకాశం కల్పించారు. ఈసారి మొత్తం మూడు విడతల్లో ఈ ప్రక్రియ కొనసాగనుంది.